జర్నలిస్ట్
# వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, శనివారం 6 -1 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 111 పేజీలు : 4 వెల : 5-00



భారత క్రికెట్ ను

## విశ్వవిజేతగా నిలిపిన యోధుడు

నేడు కపిల్ దేవ్ జన్మదినం

2 లో



## ఢిల్లీలోనే మకాం వేసిన షర్మిల

కెసి వేణుగోపాల్, ఖర్గేలతో విడివిడిగా భేటీ

2 లో



# విచారణ అనగానే వణుకు

అక్రమాల్లో ఎవరి వాటా ఎంతో తేలుతుంది

మంచిని జీర్ణించుకోలేకే కెటిఆర్ చిల్లర మాటలు

తొమ్మడిన్నరేళ్లు తెలంగాణను అడ్డంగా దోచుకున్నారు

బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు

వరంగల్,జనవరి5 జర్నలిస్ట్ వార్త

: తెలంగాణలో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటూ నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరంలో లోపాలపై న్యాయ విచారణ అనగానే మాజీ సీఎం కేసీఆర్ ఆయన తనయుడు, కేటీఆర్‌లో వణుకు మొదలైందని అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లలో అమలు చేయలేని కనీస అవసరాలను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక కేటీఆర్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. కాళేశ్వరంపై న్యాయ విచారణ అనగానే.. బీఆర్ఎస్ అగ్రనేతల్లో,మాజీ మంత్రుల్లో వణుకు మొదలైందన్నారు. అందులో ఎవరెవరి వాటా ఎంత? ప్రజాధనం ఎంత దుర్వినియోగమైందో కక్కించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇంకా నెల కూడా కాలేదు.. కనీసం 100 రోజులు సమయం ఇవ్వకుండా అప్పుడే 100 రోజుల్లో ప్రభుత్వం పడిపోతదని మంత్రి కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ఏమి మాట్లాడుతున్నారో కొంచెం ఆలోచించిమాట్లాడితే బాగుంటదని మంత్రి సురేఖ హితవు పలికారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం పాటు ప్రజల సొమ్ముని దోచుకుని, అడ్డంగా బలిసి.. తెలంగాణ ప్రజల గురించి మాట్లాడే నైతిక హక్కును బీఆర్ఎస్ నేతలు కోల్పోయాని చెప్పారు. ఉద్యమకారులను అన్యాయంగా బయటకు పంపింది ఎవరు, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మహిళలపై దాడులు జరిగినప్పుడు గానీ, కొండగట్టు వద్ద జరిగిన ఘోర ప్రమాదం లో 63 మంది చనిపోతే స్పందించని నేతలకు ఇప్పుడు నోరు లేస్తుంది ఎందుకంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఏమైంది.. తెలంగాణకు దళితుడిని తొలి ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిందెవరు ? రైతుల రుణమాఫీ ఇస్తామని ఎగ్గొట్టింది ఎవరో చెప్పాలని నిలదీసారు. తొమ్మిది న్నరేండ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. బీఆర్ఎస్ అహంకారంతో పరిపాలన అస్తవ్యస్త మైందన్నారు. అధికారం కోల్పోగానే ఇప్పుడు ప్రజలపై ప్రేమ, అనురాగాలు పుట్టుకొచ్చాయా. ప్రజల కోసం తొలిరోజు నుంచే పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటని మంత్రి కొండా సురేఖ అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన అభయహస్తం గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.

నియామకాల కమిషన్‌ను

# తీర్చిదిద్దేందుకు సహకరించండి

- యూపీఎస్సీలా టీఎస్‌పీఎస్సీ!
- యూపీఎస్సీ చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి
- ఢిల్లీలో గంటన్నర పాటు భేటీ.. నియామకాలు, పరీక్షల నిర్వహణ, పారదర్శకతపై చర్చ..
- రాజకీయ జోక్యం లేకుండా టీఎస్‌పీఎస్సీ పాలక మండలిని నియమిస్తామని వెల్లడి
- రాష్ట్ర సర్కారుకు సహకరిస్తామన్న యూపీఎస్సీ చైర్మన్ టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులకు ప్రత్యేఖక శిక్షణ ఇస్తామని హామీ
- కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, నిర్మలా సీతారామన్‌తోనూ రాష్ట్ర బృందం సమావేశం
- రక్షణశాఖ భూములను బదలాయించాలని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తులు



న్యూఢిల్లీజర్నలిస్ట్ వార్తయూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ (యూపీఎస్సీ) తరహాలో 'తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)'ను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకోసం సహకరించాలని యూపీఎస్సీ చైర్మన్ మనోజ్ సోనిని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కోరారు.టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ మొదలు పోస్టుల భర్తీ వరకు యూపీఎస్సీ తరహాలోనే జరిగేలా తగిన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పర్యటన కోసం ఢిల్లీ వచ్చిన రేవంత్‌రెడ్డి శుక్రవారం యూపీఎస్సీ చైర్మన్‌తో, అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లతో విడివిడిగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వినతిపత్రాలు సమర్పించారు.

తగిన సహకారం అందించండి

మంత్రి ఉత్తమ్, సీఎస్ శాంతికుమారి, ఇతర అధికారులతో కలసి ఢిల్లీలోని యూపీఎస్సీ కార్యాలయంలో చైర్మన్ మనోజ్ సోని, కార్యదర్శి శశిరంజన్‌కుమార్‌లతో రేవంత్ భేటీ అయ్యారు. సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీలో టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన అంశంపై చర్చించారు. వివాద రహితంగా పరీక్షల నిర్వహణ, నియామకాల్లో పారదర్శకత విషయంలో సహకరించాలని వారిని కోరారు. యూపీఎస్సీ పారదర్శకత పాటిస్తోందని, అవినీతి మరక అంటకుండా సమర్థవంతంగా పనిచేస్తోందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రశంసించారు.

# ఆసియాలో నెంబర్ వన్ స్థానానికి ఆదానీ

రిలయన్స్‌ను నెట్టేసి దూసుకుని రాక

అత్యతంత సంపన్నుడుగా ఆదాని ఎదుగుదల



న్యూఢిల్లీ,జనవరి5జర్నలిస్ట్ వార్త

గతేడాది ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని గడ్డుకా లం చవిచూసిన అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ మళ్లీ పుంజుకు న్నారు. దేశంలో అత్యతం సంపన్న నేతగా ఎదిగారు. ఈక్రమంలో ఆయన రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీనిదాటేసి ఆసియాలో అత్యంత ధనవంతుడిగా అవత రిం చారు గతేడాది ఆరంభంలో అమెరికా షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలతో ఒక్కసారిగా అదానీ గ్రూప్ షేర్లు కుప్ప కూలిపోయాయి. అప్పటికి ఆసియా కుబేరుడిగా ఉన్న అదానీ.. హిండెన్‌బర్గ్ ఆరోపణలతో ఒక్కసారిగా 35వ స్థానానికి పడిపోయారు. ఆ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపేందుకు అదానీ అనేక చర్యలు చేపట్టారు. అనేక మంది కొత్త ఇన్వెస్టర్లతో భాగస్వామ్యం కుదుర్చుకున్నారు. గడువు కంటే ముందుగానే చాలా రుణాలను చెల్లించారు. బ్యాంకుల నుంచి కొత్తగా రుణాలు తీసుకున్నారు. దీంతో అదానీ గ్రూపు కంపెనీల షేర్లు మళ్లీ గాడిన పడ్డాయి. తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అదానీ గ్రూపు నెత్తిన పాలు పోసింది. హిండెన్‌బర్గ్ ఆరోపణలపై సెబీ దర్యాప్తు మినహా మరే ఇతర దర్యాప్తూ అవసరం లేదని ఇటీవల సుప్రీం కోర్టు తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే.

# బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గవిభేదాలు

తాండూరుపై సమీక్షలో పట్నం,పైలట్ వర్గాల ఘర్షణ



హైదరాబాద్,జనవరి5జర్నలిస్ట్ వార్త

బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికలపై దృష్టి సారించిన వేళ పార్టీలో విభేదాలు భగ్గుమంటున్నాయి. తాజాగా తాండూరుకు సంబంధించి నేతల మధ్య రచ్చ సాగింది. ఆయా జిల్లాలకు సంబంధించిన ఎంపీ స్థానాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ భవన్‌లో చేవెళ్ల లోక్‌సభ కు సంబంధించిన సన్నాహక సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఒక్కో నియోజకవర్గం నుంచి 100 మందిని ఆహ్వానించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెంది కాంగ్రెస్ గెలచింది. అప్పటి నుంచి పట్నం మహేందర్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డికి సంబంధించిన రెండు వర్గాలు ఒకరిపై ఒకరు అజమాయిషి చెలాయిస్తున్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమాయత్తం చేసి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడంపై సమావేశంలో చర్చిస్తున్న సమయంలో తాండూర్ బీఆర్ఎస్ వర్గపోరు మరో మరోసారి భయటపడింది. కేటీఆర్, హరీష్‌రావు మరికొంతమంది సీనియర్ నాయకుల అధ్యక్షతన జరుగుతున్న సమీక్షా సమావేశంలో తాండూర్ నియోజకవర్గ నాయకుల మధ్య వివాదం చెలరేగింది. మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమావేశంలో మాట్లాడుతుండగా ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ని పట్నం మహేందర్‌రెడ్డి భ్రష్టు పట్టించారని...మొన్నటి ఎన్నికల్లో పట్నం మహేందర్‌రెడ్డి అనుచరులు పార్టీకి అనుకూలంగా పనిచేయకపోవడంతోనే పైలెట్ రోహిత్‌రెడ్డి ఓడిపోయారని విమర్శించారు. దీంతో అక్కడే ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి వర్గీయులు ÷లైట్ రోహిత్‌రెడ్డి అనుచరులతో వాగ్వాదానికి దిగారు. దీంతో సమావేశం రసాభాసగా మారింది.

# అమరావతిలో ఆర్-5 జోన్ వ్యవహారం

విచారణను ఏప్రిల్‌కు వాయిదా వేసిన సుప్రీం

అత్యవసర విచారణను తిరస్కరించిన ధర్మాసనం



న్యూఢిల్లీ,జనవరి5జర్నలిస్ట్ వార్త

అమరావతిలో ఆర్-5 జోన్ వ్యవహారంపై దాఖలైన పిటిష్ల విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. వెంటనే విచారణ జరపాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విజ్ఞప్తి చేశారు. అయితే రాజధానికి సంబంధించిన ప్రధాన పిటిషన్ ఇదేనని, ధర్మాసనం ముందు పెండింగ్‌లో ఉందని రైతుల తరపు న్యాయవాది దేవదత్ కామత్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమయంలో ఏపీ ప్రభుత్వం పేదలకు సెంటు భూమి ఇచ్చి నివాస గృహాలు.. నిర్మించేందుకు చేసిన ప్రయత్నాలు అడ్డుకున్నారని సింఘ్వీ వాదించారు. ఏం జరుగుతుందో తమకు అన్నీ తెలుసన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా సింఘ్వీ విజ్ఞప్తిని తోసిపుచ్చారు.

ఏప్రిల్‌లో నాన్ మిస్లేనియస్ డే రోజు విచారణ జరుపుతామని తెలిపి వాయిదా వేసింది. అందరికీ ఇళ్లు పథకం కింద అందుబాటులో ఉండే ధరలతో వాటి నిర్మాణాలు చేపట్టడానికి వీలుగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్ 5 పేరుతో జోన్ ఏర్పాటు చేసింది. అమరావతిలో పరిధిలో కూడా అర్హులైన వారికి ఇళ్ల స్థలాలను ఇవ్వడానికి ఆర్ 5 జోన్‌ను నోటిఫై చేసింది. తుళ్లూరు మండలంలోని మందడం, ఐనవోలు, మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు గ్రామాల పరిధిలో నిర్మించాలని నిర్ణయించారు.

జర్నలిస్ట్ వార్త
RNI NO :Title-Code :-TELTEL02102
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

# రామ జన్మభూమి-బాబ్రీ మసీద్ వివాదం

## మాజీ పిటిషనర్ ఇక్బాల్‌కు ఆహ్వానం




అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనవరి 22న వైభవంగా జరిగే బాల రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి ఇప్పటికే పలువురు రాజకీయ, సినీ ప్రముఖులకు ఆహ్వానం అందించిన విషయం తెలిసిందే.మొత్తంగా ఈ వేడుకకు 7000 మంది హాజరుకానున్నారు. తాజాగా రామ జన్మభూమి-బాబ్రీ మసీద్ స్థలం విషయంలో నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఇక్బాల్ అన్సారికి కూడా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధికారిక ఆహ్వానం అందించింది.రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా కోరింది. బాబ్రీ మసీదుగా మద్దతుగా నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన ఇక్బాల్ అన్సారికి 2020 ఆగస్టు 5న రామ మందిర భూమిపూజ కార్యక్రమానికి కూడా ఆహ్వానం పంపించిన విషయం గమనార్హం.

అయితే ఇటీవల అయోధ్యలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించారు. ఆ సమయంలో కూడా రోడ్డు షోలో పాల్గొన్న ప్రధానమంత్రికి ఇక్బాల్ అన్సారి పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలో ఇక్బాల్ స్పందిస్తూ.. అతను(మోదీ) మా ప్రాంతానికి వచ్చారు. ఆయన మాకు అతిథి, మా ప్రధానమంత్రి కూడా' అంటూ అందుకే స్వాగతం పలికానని వివరణ ఇచ్చారు.కాగా.. ఇక్బాల్ అన్సారి తండ్రి కూడా రామజన్మభూమి వివాదంలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన 95 ఏళ్ల వయస్సులో 2016లో మృతి చెందారు. అనంతరం రామజన్మభూమి వివాదం కేసులో ఇక్బాల్ అన్సారీ కూడా సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కీలకంగా వ్యవహరించారు. కాగా.. రామజన్మభూమి వివాదంలో సర్వోన్నత న్యాయస్థానం 2019 నవంబర్ 9న కీలక తీర్పును వెలువరించింది. వివాదంలో ఉన్న స్థలాన్ని రామమందిర నిర్మాణానికి కేటాయిస్తూ.. దానికి దగ్గరలో మరోచోటు ముస్లింలకు 5ఎకరాలకు స్థలాన్ని కేటించిన విషయం తెలిసిందే.

# జైల్లోని తమిళనాడు మంత్రికి సుప్రీంకోర్టులో ఊరట

న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసుతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్ చేసిన తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీకి (ప్రస్తుతం జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నారు) సుప్రీంకోర్టులో ఊరట లభించింది. బాలాజీని మంత్రి పదవి నుంచి తప్పించాలంటూ ఓ సామాజిక కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం శుక్రవారం కొట్టివేసింది. తమిళనాడు ముఖ్యమంత్రి అనుమతి లేకుండా రాష్ట్ర కేబినెట్ నుంచి తొలగించడం కుదరదని కోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. పోర్ట్‌ఫోలియో లేని బాలాజీని మంత్రిగా కొనసాగాలా వద్దా అనేది ముఖ్యమంత్రే నిర్ణయిస్తారని చెబుతూ.. ఇంతకు ముందు మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం సమర్థించింది.

ఒక మంత్రిని తొలగించే అధికారం గవర్నర్‌కు ఉందా? లేదా? అనే విషయాన్ని హైకోర్టు పరిగణనలోకి తీసుకుంటుంది. అంతేగానీ సంబంధిత వ్యక్తి మంత్రిగా కొనసాగాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే బాధ్యతను ముఖ్యమంత్రికి వదిలివేస్తుంది' అని జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. మద్రాస్ హైకోర్టు అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది.గతంలో మద్రాస్ హైకోర్టు తీర్పును సామాజిక కార్యకర్త ఎంఎల్ రవి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. మనీలాండరింగ్ కేసులో బాలాజీని దర్యాప్తు సంస్థ ఈడీ అరెస్ట్ చేసినప్పటికీ.. ఆయన తమిళనాడు ప్రభుత్వంలో పోర్ట్‌ఫోలియో లేని మంత్రిగా కొనసాగడంపై అభ్యంతరం వ్యక్తం చేశారాయన. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం కూడా.. క్రిమినల్ ప్రాసిక్యూషన్ పెండింగ్‌లో ఉన్న వ్యక్తిని మంత్రి పదవిని నిర్వహించకుండా నిరోధించలేదని, కేవలం అతడు దోషిగా తేలితే మాత్రమే ఆ పదవికి అనర్హుడిగా గుర్తిస్తారని కోర్టు ప్రస్తావించింది. ఎంఎల్ రవి పిటిషన్‌ను తోసిపుచ్చింది.కాగా మనీ లాండరింగ్ కేసులో సెంథిల్ బాలాజీని ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే ఆయన అనారోగ్యం బారిన పడటంతో మంత్రి సెంథిల్ బాలాజీని బెయిల్‌పై బయటకు తీసుకొచ్చేందుకు న్యాయవాదులు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. హైకోర్టు, సుప్రీంకోర్టులోనూ సెంథిల్‌కు బెయిల్ దక్కలేదు.



# వంద ఎకరాల్లో తెలంగాణ కొత్త హైకోర్టు..

### జీవో జారీ.. భూకేటాయింపులు ఎక్కడంటే..



హైదరాబాద్, తెలంగాణలో నిర్మించబోయే కొత్త హైకోర్టు కోసం 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం తెలంగాణ సర్కార్ జీవో జారీ చేసింది.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం ప్రేమావతి పేట్ , బుద్వేల్ గ్రామం పరిధిలో ఉన్న 100 ఎకరాలను హైకోర్టు ప్రాంగణం కోసం కేటాయిస్తున్నట్లు జీవో నెంబర్ 55లో పేర్కొంది.కిందటి నెలలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ఎంసీహెచ్ఆర్‌డీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. ప్రస్తుతం ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో.. కొత్తది నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో కొత్త హైకోర్టు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ లభించింది.కొత్త భవనం నిర్మాణం జరిగే వరకు హైకోర్టు కార్యకలాపాలు పాత భవనంలోనే జరుగుతాయి. ఆ తర్వాత హెరిటేజ్ భవనంగా పరిరక్షించాలని సర్కార్ భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న భవనాన్ని సిటీ కోర్టుకు లేదంటే మరేదైనా కోర్టు భవనానికి వాడుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇదివరకే చీఫ్ సెక్రటరీ శాంతికుమారిని ఆదేశించారు.

## ఢిల్లీలోనే మకాం వేసిన షర్మిల

కెసి వేణుగోపాల్, ఖర్గేలతో విడివిడిగా భేటీ

న్యూఢిల్లీ,జనవరి5 కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల ఢిల్లీలోనే ఉంటూ అక్కడి అగ్ర నేతలందరితో భేటి అవుతున్నారు. శుక్రవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైఎస్ షర్మిలా రెడ్డి సమావేశమ య్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సమావేశంలో మాణిక్కం ఠాగూర్ కూడా పాల్గొన్నారు. ఉదయం కేసీ వేణుగోపాల్‌ను షర్మిలారెడ్డి కలిశారు. ఆమె తన రోల్ ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారన్నదానిపై ఆసక్తిగా ఉన్నారు. మరోవైపు ఎపిలోనూ ఆమె రాకకోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ దేశంలో అతి పెద్ద లౌకిక పార్టీ. అది దేశ సంస్కృతిని కాపాడింది. ఈ దేశ పునాదిని నిర్మించింది కాంగ్రెస్ పార్టీయే. దేశంలో అన్ని వర్గాలకు సేవలందించింది. రాహుల్ భారత్ జోడో యాత్ర ద్వారా భారత ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. ఆయన వల్లే కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించింది. తెలంగాణలో కూడా గెలవడం ఖాయమని తెలిసి.. కేసీఆర్ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండేందుకు కాంగ్రెస్ కు మద్దతిచ్చాను. తెలంగాణలో కాంగ్రెస్ విజయంలో ఆ రకంగా నా పాత్ర కూడా ఉన్నందుకు సంతోషంగా ఉంది. కుల, మత. వర్గ తేడాల్లేకుండా ప్రతి సెవర్గానికీ నమ్మకం కలిగించే పార్టీ కాంగ్రెస్. రాహుల్, ఖర్గే నాయకత్వంలో ప్రజలకు మేలు చేస్తుందన్న విశ్వాసం నాకుందని పార్టీలో చేరిన తర్వాత షర్మిల తెలిపారు

## గవర్నర్ ఫైల్ తొక్కిపెట్టడం కుదరదు

హైదరాబాద్,జనవరి5 గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీ పదవులకు నామినేట్ చేస్తూ.. గవర్నర్‌కు రెకమెండ్ చేయగా దానిని గవర్నర్ తమిళిసై పక్కన పెట్టారు. ఇందులో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ.. ఆ అభ్యర్థనను గవర్నర్‌కు పంపారని, కానీ గవర్నర్ దానిని నిలుపు చేశారని, కేబినేట్ నిర్ణయాన్ని ఆపడానికి వీలులేదని వీరు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పిటీషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. క్యాబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ ఆపడానికి వీలు లేదని శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరుపు కౌన్సిల్ వాదించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు పిటీషన్ మెంటేనబిలిటీ పై విచారణ జరుపుతామని తెలిపింది. తదుపరి విచారణ జనవరి 24 కు వాయిదా వేసింది. కాగా, గత బీఆర్ఎస్ సర్కార్ నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయన పేర్లను సూచించింది.

## రెండోరోజూ బిజీగా సిఎం రేవంత్ రెడ్డి

యూపిపిఎస్సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ

న్యూఢిల్లీ,జనవరి5 ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి రెండో రోజు బిజీగా పర్యటన కొనసాగుతోంది. యూపీఎస్ సీ ఛైర్మన్ మనోజ్ సోనీతో భేటీ అయ్యారు. రేవంత్ తో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి , మరో ఇద్దరు ఐఏఎస్‌లు ఉన్నారు. యూపిపిఎస్సీ పనితీరు పరిశీలన, పరీక్షల నిర్వహణతో పాటు ఇతర అంశాలపై అధ్యయనం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే టీఎస్ పీఎస్ సీని ప్రక్షాళన చేస్తామన్న రేవంత్..ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టీఎస్ పీఎస్ సీ బోర్డులోని చాలా మంది అధికారులు రాజీనామా చేశారు. కేరళలో ఇప్పటికే పర్యటించి...అక్కడి సర్వీస్ కమిషన్ పనితీరును పరిశీలించింది అధికారుల బృంద పరిశీలించింది. ఈ క్రమంలోనే యూపీఎస్సీ ఛైర్మన్‌తో చర్చించిట్లు సమాచారం. యూపిపిఎస్స తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పటిష్టం చేయాలని సిఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. గురువారం ఏఐసీసీ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు ముగ్గురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయడం లక్ష్యంగా ఆయన ప్రభుత్వ చర్యలను వేగవంతం చేశారు. ఉదయం 11 గంటలకు యూపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ మనోజ్ సోనీని రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మరికొందరు ఉన్నతాధికారులు కలిశారు. యూపీఎస్సీ పనితీరు పరిశీలించి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు అధ్యయనం చేస్తున్నారు.

## ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

27వ వారంలోనూ అబార్షన్‌కు అనుమతి

న్యూఢిల్లీ,జనవరి5 ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహానంతరం వచ్చే గర్భాన్ని మహిళ 27వ వారంలోనూ అబార్షన్ చేయించుకునేందుకు అనుమతిచ్చింది. ఇటీవల తనకు గర్భం వద్దని కోర్టును సంప్రదించిన మహిళ వేసిన పిటిషన్ పై విచారణ చేపట్టిన ఢిల్లీ కోర్టు.. భర్త మరణించిన తర్వాత తనకు తీవ్ర మానసిక సమస్యలు మొదలయ్యాయని తెలిపింది. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న కోర్టు.. తాజాగా ఆమె 27వారాల గర్భవిచ్చిత్తికి అనుమతిస్తున్నట్టు జస్టిస్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ తీర్పు వెల్లడించారు. పిటిషన్ దాఖలు చేసిన మహిళ ఒక వితంతువని ఢిల్లీ ఎయిమ్స్ ఇచ్చిన నివేదిక ప్రకారం.. భర్తను కోల్పోయిన ఆమె తీవ్రమైన మానసిక సమస్యతో బాధపడు తోంది. ఈ కీలక నిర్ణయాన్ని వెలువరించింది. ఇలాంటి ఘటనే గతంలో ముంబయిలో జరిగింది. గుండె సంబంధిత సమస్యతో బాధపడిన ఓ మహిళ 27 వారాల గర్భవిచ్ఛిత్తికి బాంబే హైకోర్టు గతంలో అనుమతించింది. కోర్టు ఆదేశాలతో ముంబయిలోని పరేల్ కేఈఎం ఆస్పత్రి వైద్యులు ఆగస్టు 8న అత్యవసర అబార్షన్ నిర్వహించగా.. శిశువు సజీవంగా జన్మించింది.

## సమ్మె తీవ్రం చేసిన మున్సిపల్ కార్మికులు


విజయవాడ,జనవరి5 సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 11 రోజులకు చేరింది. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలంటూ పొర్లు దండాలతో కార్మికులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి హామీలు ఇచ్చారని.. సమాన పనికి సమాన వేతనం, కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని చెప్పారన్నారు. చంద్రబాబు ప్రభుత్వం చేయలేని పని తాము చేసి చూపిస్తాం అన్నారన్నారు. ఆయన మాటలు నమ్మి కార్మికులు ఓట్లు వేసి గెలిపించారని అన్నారు.

## నగ్న ఫోటోల పేరుతో బెదిరింపు

హైదరాబాద్,జనవరి5 అమ్మాయిల న్యూడ్ ఫోటోలు సోషల్ మీడియాలో పెడతానని బ్లాక్ మెయిల్ చేస్తున్న ఓ యువకుడిని సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ కు చెందిన బీటెక్ విద్యార్థి జిష్ణు కీర్తన్ రెడ్డి ఇన్‌స్టాలో అమ్మాయిల పేరుతో ఫేక్ అకౌంట్లతో ప్రొఫైల్ క్రియేట్ చేసి అమ్మాయిలతో చాటింగ్ చేస్తుండేవాడు. అమ్మాయిలతో పరిచయాలు పెంచుకుని తన న్యూడ్ ఫోటోలు అమ్మాయిలకు పెట్టి..వారి ఫోటోలు పంపించమని చెప్పేవాడు. ఇలా అమ్మాయిల ఫోటోలు సేకరించేవాడు.

# భారత క్రికెట్ ను విశ్వవిజేతగా నిలిపిన యోధుడు

### నేడు కపిల్ దేవ్ జన్మదినం



న్యూఢిల్లీ,జనవరి5: కపిల్ దేవ్ రాంలాల్ నిఖంజ్ భారతదేశపు ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు. 1959, జనవరి 6న ఛండీగఢ్లో జన్మించిన కపిల్ దేవ్ భారత క్రికెట్ జట్టుకు ఎనలేని సేవలందించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యున్నత ఆల్‌రౌండర్‌లలో ఒకడిగా పేరుసంపాదించాడు. 2002లో వి÷-డజెన్ పత్రికచే 20 వ శతాబ్దపు మేటి భారతీయ క్రికెటర్‌గా గుర్తింపు పొందినాడు. 1983లో సారథ్యం వహించిన ఏకైక ప్రపంచకప్ పోటీలో భారత్‌ను విశ్వవిజేతగా తీర్చిదిద్దాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిష్క్రమించే నాటికి అత్యధిక టెస్ట్ వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. 1999 అక్టోబర్ నుంచి 2000 ఆగష్టు వరకు 10 మాసాల పాటు భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. సాధించిన రికార్డులు 1994, జనవరి 30న శ్రీలంకపై బెంగుళూరులో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో న్యూజీలాండ్కు చెందిన రిచర్డ్ హాడ్లీ రికార్డును అధికమించి టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత ఇతని రికార్డు కూడా ఛేదించబడింది. టెస్ట్ క్రికెట్‌లో 4000 పరుగులు మరియు 400 వికెట్లు డబుల్ ఫీట్ సాధించిన తొలి ఆల్‌రౌండర్‌గా రికార్డు సృష్టించాడు.1988లో జోయెల్ గార్నల్ రికార్డును అధికమించి వన్డేలలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా అవతరించాడు. తరువాత 1994లో పాకిస్తాన్కు చెందిన వసీం అక్రం ఈ రికార్డును ఛేదించాడు.వన్డేలలో సెంచరీ సాధించిన మొట్టమొదటి భారతీయుడు.లార్డ్స్ మైదానంలో వరుసగా 4 సిక్సర్లు కొట్టి ఈ ఘనత పొందిన తొలి బ్యాట్స్‌మెన్‌గా అవతరించాడు. అవార్డులు1979-80 లో అర్జున అవార్డు1982 , 983లో పద్మశ్రీ అవార్డు1, 1991లో వి÷-డజెన్ క్రికెటర్ ఆఫ్ దా ఇయర్ అవార్డు, 2002లోపద్మవిభూషణ్ అవార్డు ,వి÷-డజెన్ ఇండియన్ క్రికెటర్ ఆఫ్ ది సెంచరీ 2013లో టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ ఈ సంవత్సరానికిగానూ కల్నల్ సికె నాయుడు జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈ పురస్కారంలో భాగంగా ఆయనకు ట్రోఫీ, 25 లక్షల చెక్ అంజేస్తారు. ఆల్‌టైమ్ గ్రేటెస్ట్ ఆల్‌రౌండర్లలో ఒకడైన కపిన్ భారత్ తరపున 131 టెస్టులు ఆడి 434 వికెట్లు పడగొట్టాడు. ఇదే ఫార్మాట్లో 400 వికెట్లు, 500 పరుగులు చేసిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. 225 వన్డేలు ఆడిన కపిల్ 253 వికెట్లు తీసి 3783 పరుగుల సాధించాడు. ఇతని సారథ్యంలోనే భారతజట్టు 1983లో ప్రపంచ కప్ సాధించింది.

# రోడ్డుప్రమాదం ఎమ్మెల్సీకి తీవ్రగాయాలు, పీఏ మృతి..

### జానీ మాస్టర్ కారులో ఆస్పత్రికి ఎమ్మెల్సీ..



నెల్లూరులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. నెల్లూరు జిల్లా కోడలూరు మండలం చంద్రశేఖరపురం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో..తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తీవ్రగాయాలపాలయ్యారు.. అయితే, ఈ ప్రమాదంలో.. అక్కడిక్కడే ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పీఏ వెంకటేశ్వరరావు మృతిచెందారు.. జాతీయ రహదారి వద్ద కంటైనర్ టైర్ పగిలి సడన్ బ్రేక్ వేయడంతో ఈ ప్రమాదం జరిగినట్టు చెబుతున్నారు.. వెనుక నుంచి వేగంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రయాణిస్తున్న కారు వెళ్తుండగా.. కంటైనర్ టైర్ పగలడం.. సడన్ బ్రేక్ వేయడంతో.. ఆ కంటైనర్‌ను కారు వెనక నుంచి ఢీ కొట్టింది.. ఆ తర్వాత బోల్తా పడింది.. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్‌రెడ్డి పీఏ అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.. అయితే, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తలకు బలమైన గాయాలు అయినట్టుగా తెలుస్తోంది. ఇదే సమయంలో ఆ రోడ్డులో వస్తున్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్.. తన కారులో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని ఆస్పత్రిలోకి తరలించారు.. ప్రమాదాన్ని చూసి కారు ఆపిన జానీ మాస్టర్.. ఎమ్మెల్సీకి బలమైన గాయాలు కావడంతో.. తలకి కట్టుకట్టారు.. ఆ తర్వాత ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు క్షతగాత్రులను తన కారులో నెల్లూరు అపోలో ఆస్పత్రికి తరలించి తన మంచి మనసు చాటుకున్నారు కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్.

## రాజ్యసభకు స్వాతి మలివాల్..

### - నామినేట్ చేసిన ఆప్



ఢిల్లీ: ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మలివాల్‌ని రాజ్యసభ అభ్యర్థిగా ఆప్ నామినేట్ చేసింది. సంజయ్ సింగ్, ఎన్డీ గుప్తాలను పార్లమెంటు ఎగువ సభకు ఆప్ మరోసారి నామినేట్ చేసింది.ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) ఈరోజు నామినేషన్లను ప్రకటించింది.స్వాతి మలివాల్ మొదటిసారిగా రాజ్యసభకు నామినేట్ అయ్యారు. సంజయ్ సింగ్, ఎన్డీ గుప్తాలను రెండవసారి రాజ్యసభ సభ్యులుగా కొనసాగించాలని ఆప్ నిర్ణయించింది. సంజయ్ సింగ్, ఎన్డీ గుప్తాల ప్రస్తుత పదవీకాలం జనవరి 27, 2024తో ముగియనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో సంజయ్ గుప్తా జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే.. ఆప్ అభ్యర్థన మేరకు సంజయ్ సింగ్ నామినేషన్ పత్రాలపై సంతకం చేయడానికి కోర్టు అనుమతి ఇచ్చింది.రాజ్యసభ సభ్యునిగా పదవీ కాలం ముగుస్తున్న సుశీల్ కుమార్ గుప్తా స్థానంలో స్వాతి మాలీవాల్‌కు అవకాశం కల్పించనున్నారు. ఈ ఏడాది జరగనున్న హర్యానా ఎన్నికల్లో ఆప్ పోటీ చేయాలనుకుంటోంది. సుశీల్ కుమార్ గుప్తాకు హర్యానా బాధ్యతలను అప్పగించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

ఎగువ సభలో రాఘవ్ చద్దా, మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ సహా ఆప్‌కి ప్రస్తుతం 10 మంది సభ్యులు ఉన్నారు. పంజాబ్‌లో విజయం తర్వాత రాజ్యసభలో ఆప్ బలం గణనీయంగా పెరిగింది. అటు.. ఢిల్లీలోని మూడు రాజ్యసభ స్థానాలకు నామినేషన్లు జనవరి 3న ప్రారంభమయ్యాయి. జనవరి 19న పోలింగ్ జరుగుతుంది. ఢిల్లీ అసెంబ్లీలోని 70 సీట్లలో ఆప్‌కి 62 స్థానాలు ఉన్నందున అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికకానున్నారు.

# లేనివారు విమర్శలు చేస్తున్నారు

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్




తొర్రూరు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ప్రజాపాలన కార్యచరణపై బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అపోహలు సృష్టిస్తే ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్ ముఖ్య కార్యకర్తలతో సమావేశమైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో ఆరుగ్యారెంటీలపై అవగాహన లేని మండల ప్రజా ప్రతినిధులు విమర్శిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు పరస్తామని ఇచ్చిన హామీలలో ప్రభుత్వం ఇప్పటికే రెండు హామీలను నెరవేర్చిందన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామాలలో దరఖాస్తులు తీసుకునేందుకు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసిందన్నారు. దరఖాస్తులు సమర్పించే క్రమంలో ప్రజలు ఏదైనా అభ్యంతరాలు వెల్లడిస్తే అధికారులు నివృతి చేసేలా ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రజలకి ఇచ్చిన మాట నెరవేర్చుకోవడానికి పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించే క్రమంలో ఒక్కసారి వారి అర్హతలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి హోదాలో ఉన్న వారి నాయకున్ని పాలకుర్తి ప్రజలు మట్టి కరిపించి, తిరస్కరించి, ఇంటికి పంపిన సంగతి బీఆర్ఎస్ నాయకులు మర్చిపోతున్నారని అన్నారు. ఇప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉందన్న భ్రమలో వ్యవహరిస్తూ, ప్రజా ప్రతినిధుల తీరు మారడం లేదని విమర్శించారు. అహంకారంతో ప్రభుత్వంపై బురద చల్లడం సరైంది కాదన్నారు. గత 10 ఏళ్లలో ఇచ్చిన ఒక్క హామీ నేరవేర్చని వారు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు అనిపిస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంపై అనుమానాలు ఉన్నాయనిడం సిగ్గుచేటన్నారు. స్థానిక జెడ్పిటిసి, ఎంపీపీలు స్తోమతను మించి మాట్లాడడం మంచిది కాదని హెచ్చరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మీ నాయకున్ని చిత్తుచిత్తుగా ఓడించినప్పటికీ ఇంకా అవాకులు, చెవాకులు పలుకుతున్న మీకు రాబోయే ఎన్నికల్లో మీ పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలన్నారు. ఒకటి నుండి రెండు ఎకరాలకు రైతుబంధు ఈరోజు నుండి పడుతున్నాయని, రెండు, మూడు రోజుల్లో అందరికీ పడతాయని కళ్ళు తెరిచి చూసి, మీ పద్ధతిని పద్ధతులను మార్చుకోవాలని సూచించారు.

ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలని మరోమారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, నకరికంటి కొమరయ్య, అలువాల సోమయ్య, ధర్మారపు మహేందర్, వేల్పుల రామచందర్, ధర్మారపు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: గోదావరిఖని 38వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్యారెంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను వారు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజాపాలన కార్యచరణ రూపొందించింది అన్నారు. గడిచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను మెచ్చి, ప్రజలంతా భారీ మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా భావిస్తుందన్నారు. తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని వాగ్దానం చేశారు. నియోజకవర్గ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరైనా దళారులు లబ్ధిదారులతో పథకాలు అందే విధంగా ప్రలోభాలకు గురి చేసినట్లయితే వెంటనే తనకు, లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎందుకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుపేద ప్రజలు ఎటువంటి ఖర్చులు లేకుండా దరఖాస్తు పత్రాలను సైతం ప్రభుత్వమే జారీ చేసిన సంగతి ప్రజలు గుర్తించాలన్నారు. అలాంటి ప్రభుత్వం ఎలాంటి రుసుం ఆశించదని గమనించాలన్నారు. పథకాలు దక్కించుకోవాలనే నెపంతో దళారుల ప్రలోభాలకు గురికావద్దని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. ఎవరు గాబర పడాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

## ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తులు పరిశీలించిన మంత్రివర్యులు కొండ సురేఖ



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: గ్రేటర్ వరంగల్ డివిజన్ పరిధిలోని పలు కేంద్రాలను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ పర్యటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 36వ, డివిజన్ చింతల్ జామాతే ఇస్లామి హింద్ హాల్లో పాల్గొని ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. వారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రజా సేవకురాలు ఝాన్సీరెడ్డిపై విమర్శలు చేస్తేక్షమించేది లేదు

### - మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష



తొర్రూరు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి, ప్రజా సేవకురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎన్నారై నాయకులు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి విమర్శలు చేస్తే క్షమించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష హెచ్చరించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా నాయకులు సమావేశమైనారు. ఏర్పాటైన సమావేశంలో వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించేందుకు, పాలకుర్తి నియోజకవర్గం లోని గుర్తురు శివారులో సొంత డబ్బుతో 74 ఎకరాల భూమిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అనాధాశ్రమం నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తున్నారని తెలిపారు. పేదలకు సేవలు చేయడానికి సొంత డబ్బుతో భూములు కొనుగోలు చేస్తే, వ్యవసాయ భూములు కొనబడదని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. గత పది సంవత్సరాలలో ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి హోదాలో ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ భూములు, పేదల భూములను కబ్జాలు చేసి వ్యాపారం చేశారు. మా నాయకురాలు పేద ప్రజలకు ఉపాధి కల్పించేందుకు భూములు కొనుగోలు చేసిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కు శంకుస్థాపన చేయడానికి రేవంత్ రెడ్డిని రావద్దని ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి సోషల్ మీడియాలో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి తన కోడలిని ఒంటి చేతితో పాలకుర్తిలో ఓటమి ఎరగని నేతపై గెలిపించిన ఘనత ఝాన్సీ రెడ్డికి దక్కిందన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డిలపై విమర్శలు చేసేస్థాయి ఎర్రంరెడ్డికి లేదన్నారు. ఇలాంటి విమర్శలు చేస్తే పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న మహిళలు ఎర్రంరెడ్డికి సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హర్షిత, పట్టణ అధ్యక్షురాలు పేర్ల రాములమ్మ, నాయకురాలు కందిమళ్ళ అనిత, తాటికాయల రాణి, యశోద, పేర్ల మహేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన హనుమకొండ కలెక్టర్




హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఐనవోలు మండలం నర్సింహుల గూడెం గ్రామ పంచాయితీ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సందర్శించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలన కార్యక్రమం లో భాగంగా లబ్ధిదారుల వద్ద దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులు ఎవ్వరూ గాబరా పడాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు. వారి వెంట స్పెషల్ అధికారి నాగేశ్వర్ రావు, మండల టీం లీడర్ ఎంపిడిఓ వెంకటరమణ, రెవెన్యూ, అగ్రికల్చర్, ఇతరత్రా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడి ఎన్నిక



పెద్దపల్లి గోదావరిఖని, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ కమిటీ సీనియర్ జర్నలిస్ట్ విలాసాగరపు శ్రీనివాస్ ని ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాం కుమార్, కోశాధికారి గడ్డం శ్యామ్, సీనియర్ జర్నలిస్టులు, పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అభ్యున్నతికి, నూతన కార్యవర్గంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఔన్నత్యానికి తోడ్పడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తోటి పాత్రికేయ మిత్రులు, స్నేహితులు వారికి అభినందనలు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ నియామకం



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ గోదావరిఖని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గా కన్నూరి ధర్మేందర్ మాదిగ నియామకమైనట్లు శుక్రవారం ఓ ప్రకనలో తెలిపారు. తెలంగాణ ప్రాంతంలో తాకట్టు పెట్టబడుతున్న మాదిగ జాతి విముక్తి కోసం, జాతీ అభివృద్ధి సాధనకై వర్గీకరణతో పాటు సంక్షేమ రాజకీయం రంగంలో తమ వంతుగా కృషి చేస్తానని తెలిపారు. మాదిగల వాటాకి జరిగే పోరాటంలో తాను ముందు వరుసలో ఉండటమే కాకుండా, జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ జాతిని ఏకం చేసి ముందుకు తీసుకెళ్తానని నమ్మికతో ఆయనకు కన్వీనర్ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. తన నియమాకానికి కృషి చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసురుపారటి బ్రహ్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ కోఆర్డినేటర్స్ మాతంగి ఓదెలు మాదిగ, పండు నరసింహులు మాదిగ, శంకర్ మాదిగ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సిసి కొమరయ్య



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి శుక్రవారం ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరైనారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలానికి చెందిన సిసి గోలి కొమురయ్య ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులు గ్రామైక్య సంఘాల ద్వారా వివో ఏల సమన్వయ సహకారంతో పేద మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అందిస్తున్న సేవలను ఎమ్మెల్యేకి వివరించారు. వారి వెంట మాజీ సర్పంచ్ తాటికాయల ఆనందం, సీనియర్ కాంగ్రెస్ నాయ కులు పోలిసాని దేవేందర్ రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిరు రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్, బిర్రు సురేష్, బిర్రు భాస్కర్, జక్కి గోపాల్, సాయి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# పక్కాగా ప్రజాపాలన డేటాను నమోదు చేయాలి

## – హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాల్లో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల డేటాపై శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న డేటాఎంట్రీ ఆపరేటర్లకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసేటప్పుడు దరకాస్తుదారు పేరు, వారు ఏయే ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు, రేషన్, ఆధార్ కార్డుల వివరాలు, దరఖాస్తు పత్రంలో నమోదు చేసిన తదితర సమాచారాన్ని పక్కాగా డేటాను నమోదు చేయాలన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేసేటప్పుడు ఎలాంటి తప్పులు లేకుండా ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. డిసెంబర్ 28వ, తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈరోజు నుండే డేటా ఎంట్రీని ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను జనవరి 12వ తేదీ నాటికి ప్రజాపాలన వెబ్ సైట్ లో అన్ని వివరాలు నమోదు చేసే విధంగా అధికారులు, ఆపరేటర్లు కృషి చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అత్యంత జాగ్రత్తగా సరైన వివరాలతో డేటాను నమోదు చేయాలన్నారు. దరఖాస్తు దారుల వివరాలు ఆన్ లైన్లో నమోదు చేసే డేటాతోనే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. అందువల్ల ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు ఆపరేటర్లు చాలా జాగ్రత్త వహించాలన్నారు. దరఖాస్తు ఫారాలను భద్రంగా ఉంచాలన్నారు. హైదరాబాద్ లో శిక్షణ పొందిన ఐదుగురు ఆపరేటర్లు ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్థులను ఏవిధంగా ప్రజాపాలన వెబ్ సైట్ లో నమోదు చేయాలనే వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆపరేటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డివో శ్రీనివాస్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈఓ వెంకటేశ్వర్ రావు, ఇతరత్రా అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విజయ మెడల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత వైద్య శిబిరాలు

అందరికీ అందుబాటులో వైద్యసేవలు తీసుకురావడమే తన లక్ష్యమని పల్సస్ సీఈవో డా. గేదెల శ్రీనుబాబు పేర్కొన్నారు. విజయ మోడల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వివిధ ఆరోగ్య సంరక్షణ సంస్థల సహకారంతో రాజాం, పాల కొండ, శ్రీకాకుళంలో నిర్వహించిన వైద్యారోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గేదెల శ్రీనుబాబు మాట్లాడుతూ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా సేవాదృక్పథంతో ఆస్పత్రులు ప్రారంభించామన్నారు. పల్లె పేదలకు ఉచితవైద్యం అందించేందుకు వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం అంటే అనారోగ్యం లేకపోవడమే ఒక్కటే కాదని, శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సు కూడా బాగున్నప్పుడే ఆరోగ్యంగా ఉన్నట్లు అని గుర్తించే ఉత్తరాంధ్రలో అందరికీ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రలో అఫర్డబుల్ హెల్త్కేర్ లక్ష్యంగా పల్సస్-విజయ మోడల్ హాస్పిటల్ కృషి చేస్తోందన్నారు. %+%20లో టెక్, హెల్త్ సమ్మిట్లు నిర్వహించిన తాను %+%20 లక్ష్యాలలో ప్రధానమైన అందరికీ అందుబాటులోకి వైద్యం తీసుకురావాలనే హెల్త్కేర్ మోడల్ హాస్పిటల్ ప్రారంభించానన్నారు. ఈ ఆస్పత్రుల ప్రారంభం వల్ల గ్రామీణ ప్రాంతాల పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించగలమని గేదెల శ్రీనుబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. విజయ మోడల్ హాస్పిటల్ ద్వారా అందరికీ అందుబాటులోకి వైద్యం తెచ్చామన్నారు. ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తూనే, గ్రామీణ సమాజాలు ఎదుర్కొంటున్న వైద్యారోగ్య సవాళ్లను పరిష్కరిస్తుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఆర్థిక వృద్ధి, సమాజ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. వెనకబడిన ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే, విద్య, విజ్ఞాన, వైద్యరంగాల ద్వారా తమ పల్సస్ విశేష సేవలు అందిస్తోందన్నారు. ఈ వైద్యశిబిరాలలో 100 మంది వైద్యులు హాజరై, దాదాపు పదివేల మందికి వైద్యపరీక్షలు చేశారు.

# జూనియర్ డాక్టర్ల డిమాండ్ల పరిష్కారానికి బ్రిటన్ ప్రభుత్వం సుముఖత ?

లండన్ : అనూహ్యమైన రీతిలో ఆరు రోజుల పాటు సమ్మెను చేపట్టిన జూనియర్ డాక్టర్ల డిమాండ్లను పరిష్కరించేందుకు బ్రిటన్ ప్రభుత్వం సుముఖంగా వుందని ఎన్హెచ్ఎస్ నేత సూచనప్రాయంగా గురువారం తెలిపారు. సమ్మె నేపథ్యంలో పెరుగుతున్న ఒత్తిడే ఇందుకు ప్రధాన కారణంగా వుంది. మరోపక్క సమ్మెలో వున్న జూనియర్ డాక్టర్లకు సంఘీభావంగా ప్రజల నుండి మద్దతు పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం దిగిరాక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది.

# రక్తం అమ్మకానికి కాదు : కేంద్రం

న్యూఢిల్లీ): రోగులకు అవసరమైన రక్తాన్ని కొన్ని బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు అధిక ధరలకు అమ్ముకుంటున్నాయని ఫిర్యాదులు వస్తున్ననేపథ్యంలో వీటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రక్తానికి వసూలు చేస్తున్న అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలని నిర్ణయించినట్లు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డిసిజిఐ) వెల్లడించింది. 'రక్తం అమ్మకానికి కాదు' అనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని.. ఆసుపత్రులు, బ్లడ్ బ్యాంకులు కేవలం ప్రాసెసింగ్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని సూచించింది."రక్తానికి అధిక రుసుం అంశంపై గతేడాది సెప్టెంబరులో నిర్వహించిన డ్రగ్స్ కన్సల్టేటివ్ కమిటీ 62వ సమావేశంలో అధికారులు పూర్తిస్థాయిలో చర్చలు జరిపారు. 'రక్తం అమ్మకానికి కాదు' అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. దాన్ని సరఫరా మాత్రమే చేయాలని నిర్ణయించారు.ాగా, కేంద్రం తాజా మార్గదర్శకాల ప్రకారం రక్తం లేదా రక్తం విభాగాలకు (ప్లాస్మా, తెల్లరక్తకణాలు వంటివి) రూ.250 నుంచి రూ.1550 వరకు మాత్రమే వసూలు చేయాలి. ఈ నిబంధనలకు కట్టుబడి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ అధికారులకు డిసిజిఐ సూచిం చింది. కొన్ని ఆసుపత్రులు,

బ్లడ్ బ్యాం కులు అధిక రుసుంవసూలు చేస్తున్నా యనే విమర్శలు న్నాయి. రక్తదానం చేయని పక్షంలో ఒక్కో యూనిట్కు రూ.3000 నుంచి రూ.8వేల

# ఏసీబీ వలలో చిక్కిన కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏఆర్ కిష్టయ్య శుక్రవారం ఏసీబీ వలలో చిక్కుకున్నారు. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీపీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నట్లు సమాచారం. విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, ఇతర రుసుముల స్వీకరణలో జరిగిన 3 కోట్ల కుంభకోణంపై ఏఆర్ కిష్టయ్య, ప్రిన్సిపాల్ బన్న అయిలయ్యపై కమిటీ విచారణ చేస్తున్న సయమం లోనే వీసీ రమేష్ కిష్టయ్యను క్యాంపస్ కు మార్చారు. న్యాక్ కోసం కేటాయించిన 10 కోట్ల బిల్లుల్లో చేతి వాటం కోసమే కిష్టయ్యను క్యాంపస్ కు వీసీ బదిలీ చేయించారని, గతంలో అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూనివర్సిటీలో నాలుగు కార్యాలయాలకు కిష్టయ్య ఒక్కడినే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా వీసీ నియమించారనే ఆరోపణలు సైతం వ్యక్తమౌతున్నాయి. న్యాక్ సందర్భంగా వర్సిటీలో రోడ్లు, హాస్టళ్లు, ఇతర బిల్డింగ్ ల కోసం 10 కోట్ల కేటాయించారు. వీటిలో కమీషన్ల కోసమే బిల్డింగ్ డివిజన్, పబ్లికేషన్స్ సెల్, హాస్టల్ ఆఫీస్ తో పాటు యూనివర్సిటీ ఆడిట్ ఆఫీస్ కు కూడా కిష్టయ్యనే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా నియమించారు. ఒక్క హాస్టల్ లోనే పాలు అమ్మే వ్యాపారి దగ్గరి నుంచి 50 వేలు లంచం తీసుకోవడం పలు అనుమానాలకు తావి స్తోంది. ఇంకా దీని వెనుక పెద్ద పెద్ద తిమింగలాలు ఉన్నాయనే అనుమానంతో ఏసీబీ విచారణ జరుపుతోంది. బిల్లులు తయారు చేసేదీ, ఆ బిల్లులు పాస్ చేసేది తానే కావడంతో ఏఆర్ కిష్టయ్య చేతి వాటానికి అంతు లేకుండా పోయిందనే చర్చ సాగుతోంది.

# నూతన భాద్యతలు చేపట్టిన కలెక్టర్ అద్వైత్ సింగ్ కుమార్



మహబూబాబాద్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టర్ గా శుక్రవారం అద్వైత్ సింగ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన భాద్యతలు చేపట్టిన కలెక్టర్ కు అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా అధికారులు తదితరులు స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

## - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




సంగెం, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రజలే పాలకులని ప్రజల నిర్ణయమే తుది నిర్ణయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం కాట్రపల్లి, చింతలపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆ గ్రామాల్లోకి రావడంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేస్తూ వారిని ఆహ్వానించారు. ఆయా గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కౌంటర్లను సందర్శించి, లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కౌంటర్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని సాహసం కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలపై సంతకం చేసి, హామీతో ప్రజల ముందుకు వచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజా ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆరు గ్యారెంటీల అమలే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు ఇతర అవసరాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వరుస కల్పించారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలలో ఎవరు ఎటువంటి అపోహలకు గురి కావద్దని అన్నారు. 6 కోట్ల మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం గత పాలకుల అసమర్థ పాలన వల్ల నేడు 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మారిందని అన్నారు.

.రాష్ట్ర ఆర్థిక స్థితిని వాస్తవ పరిస్థితిని ప్రజలముందు పెట్టాలనే నిండు శాసనసభలో శ్వేత పత్రం విడుదల చేయడం జరిగినదని అన్నారు. అయినప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంగా అంచలం చెలుగా నెరవేరుస్తుందని, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే సూచించారు. దరఖాస్తుదారులకు గ్యారెంటీ పథకాలపై ఏర్పడుతున్న అభ్యంతరాలకు అధికారులు నివృత్తి చేస్తూ దరఖాస్తులు స్వీకరించాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.


# పుట్టిన గ్రామం రుణం తీర్చుకుంటా

## – తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్న మంత్రి సీతక్క



వరంగల్ బ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శుక్రవారం తన స్వగ్రామం ములుగు జగ్గన్నపేట గ్రామానికి చేరుకున్నారు. మంత్రి బాధ్యతలు తీసుకున్న మొదటిసారి తన స్వగ్రామానికి రావడంతో గ్రామ ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన పుట్టిన ఇంటి వద్ద తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ నేను మీ ఆడ బిడ్డను ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగిన బిడ్డను నేను పుట్టిన గ్రామం అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. ప్రజలు తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ములుగు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు చేస్తామని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వాళ్ళు త్వరగా చేసుకోవాలన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సూర్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కల్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నునేటి శ్యామ్, ఉప సర్పంచ్ సదానందం, అర్రెం వెంకన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా బ్లాక్, మండల, గ్రామ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మండలంలోని పెద్ద కొడపాకలో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వారు దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా రాష్ట్రంలోని ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛనలు, ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మండల పరిధిలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసిల్దార్ సుభాషిని, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాయచూరులో డాక్టర్ సహా నలుగురికి..



రాయచూరు,: గడిచిన రెండు వారాలుగా రాష్ట్ర వ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో జిల్లాలోనూ నలుగురికి పాజిటివ్ నిర్ధారణ అయిన ట్లు బుధవారం అధికారులు ప్రకటించారు. రాయచూరు నగరంలోని ఒక వైద్యుడితో పాటు మాన్వి తాలూకా బ్యాగవాట్, మాడగిరి, మాన్వి పట్టణంలో ఒక్కొక్కరికి పాజిటివ్ ఉన్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయింది. ఈ నలుగురికి ప్రత్యేక చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో ఇప్పటి వరకు 582 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా దగ్గు, జ్వరం, జలుబు ఉన్న వారిని ప్రత్యేకంగా పరీక్షిస్తున్నట్లు వైద్యులు చెప్పారు. కొవిడ్ పాజిటివ్ కేసులు నిర్ధారణ అయిన పక్షంలో రిమ్స్ ఆస్పత్రిలో ఆక్సిజన్ సౌకర్యంతో కూడిన 20 పడకల ఐసీయూ కేంద్రాన్ని సిద్ధం చేసి ఉంచినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పాటు ప్రతి తాలూకా కేంద్రంలో ఆక్సిజన్ సౌకర్యంతో కూడిన 10 ఐసీ యూ పడకలను అందుబాటులో ఉంచామన్నారు. కాగా ప్రస్తుతం వస్తున్న వేరియంట్ వల్ల ఎలాంటి ప్రాణపాయం లేకపోయినా ప్రజలు తగిన జాగ్రతలు పాటించాలని అధికారులు చెబుతున్నారు.




# సంక్రాంతి బరిలో హనుమాన్

**థియేటర్లు ఇవ్వకుండా తొక్కేస్తున్నారన్న నిర్మాత**

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'హనుమాన్ '. ఎలాంటి అంచనాలు లేకుండా తెరకెక్కిన ఈ చిత్రం ఒక టీజర్, ట్రైలర్తో అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొంది. సంక్రాంతి బరిలో పెద్ద సినిమాలతో పోటీ పడుతోంది. అయితే మూడు పెద్ద సినిమా మధ్య నలిగిపోయే పరిస్థితి ఉంది. ఆశించిన సంఖ్యలో థియేటర్లు దక్కే అవకాశం కనిపించడం లేదు. ఈ నెల 12న విడుదల అవుతున్న 'గుంటూరు కారం' దాదాపు 90 శాతం థియేటర్లను ఆక్యుపై చేసింది. కొన్ని ఏరియాల్లో 'హనుమాన్'కి కనీసం ఒకట్రెండు థియేటర్లు కూడా దొరక్కపోవడం చూస్తుంటే ఈ సినిమాని టార్గెట్ చేశారని నెటిజన్లు భావిస్తున్నారు. వీఎఫ్ఎక్స్ పనులు తదితర కారణాల వల్ల గత ఏడాది రెండుమూడు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదల కానుంది. కంటెంట్ మీదున్న నమ్మకం బాలీవుడ్లో మార్కెట్, అక్కడ దక్కిన థియేటర్లను దృష్టిలో పెట్టుకుని సంక్రాంతి బరి నుంచి వెనకడుగు వేయడం లేదు చిత్ర దర్శకనిర్మాతలు. అయితే ఇప్పటి దాకా తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఉన్న టీమ్ ఇప్పుడిప్పుడే నోరు విప్పుతోంది. తాజాగా నిర్మాత నిరంజన్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో .. తమ సినిమాని కావాలని తొక్కేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్లో 75 సింగిల్ స్క్రీన్లు ఉంటే కనీసం 10 కూడా హనుమాన చిత్రానికి కేటాయించలేదని నిరంజన్ అన్నారు. 'ఉన్న థియేటర్లన్నీ ఒక సినిమా కోసం వార్ వన్ సైడ్ చేయడం అన్యాయమే. 'గుంటూరు కారం' చిత్రాన్ని నైజాంలో దిల్‌రాజు పంపిణీ చేస్తున్నారు. అన్ని థియేటర్లలోనూ తన సినిమానే పడాలన్నది పంపిణీదారుడిగా ఆయన ఆలోచన. మా చిత్రానికి కూడా కొన్ని థియేటర్లు సర్దితే బాగుండేది. రెండు మూడు రోజుల్లో ఈ పరిస్థితి సర్దుబాటు అవుతుందన్న ఆశ ఉంది. అంతగా కాకపోతే సినిమా విడుదలయ్యాక థియేటర్లు వాటంతట అవే పెరుగుతాయన్న నమ్మకం ఉందని అన్నారు. 'హనుమాన్ ' సంక్రాంతికి వచ్చి వెళ్లిపోయే సినిమా కాదని, కనీసం నాలుగైదు వారాలు బాక్సాఫీసు దగ్గర సినిమా ఉంటుందని, అందుకే సంక్రాంతికి పెద్దగా వసూళ్లు రాకపోయినా, ఇబ్బంది లేదని చెబుతున్నారు.




# సంక్రాంతి బరి నుంచి ఈగిల్ ఔట్

**పోటీపడడం ఇష్టం లేక తప్పుకున్న నిర్మాతలు**

తెలుగు చిత్ర పరిశ్రమలో సంక్రాంతి సినిమాల విషయంలో తీవ్ర అనిశ్చితి నెలకొని ఉంది. తెలుగు, తమిళం కలిపి దాదాపు 10 సినిమాలు ఈ సంక్రాంతి పండుగ రోజున విడుదలకు సిద్ధమవడంతో నిర్మాతలతో పాటు ప్రేక్షకుల్లో సైతం ఏం జరుగబోతున్నదనే ఆసక్తి ఏర్పడింది. సినిమాలు ఎవరైనా వాయిదా వేసుకుంటారా అని ప్రతి ఒక్కరూ వేయి కళ్లతో ఎదురు చేశారు. ఈ క్రమంలో ముందుగా దిల్ రాజు ప్రోడక్షన్ హౌజ్ నుంచి వస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమాను వాయిదా వేసుకోగా తాజాగా ఈ రోజు రవితేజ నటించిన ఈగల్ సినిమాను వాయిదా వేయనున్నట్లు ప్రకటించారు. అయితే కొద్దిరోజుల క్రితం తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు నేతృత్వంలో కొన్ని రోజులుగా చిత్ర నిర్మాతలతో మంతనాలు జరుపుతూ వస్తున్నారు. ఇందులో ఎవరో ఒకరు తమ సినిమాను వాయిదా వేసుకోవాలని, లేదంటే అన్ని సినిమాలకి థియేటర్స్ దొరకటం కష్టం అవుతుందని, ఆ తరువాత ఎవరినీ నిందించ వద్దనీ చెప్పగా ఎవరికీ వారు తాము వెనక్కి తగ్గేది లేదని, అందరమూ సంక్రాంతి తేదీకే ఫిక్స్ అయ్యామని ఆ రోజే విడుదల చేస్తామని భీష్మించుకు కూర్చున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ పోటీ నుంచి రవితేజ తప్పుకుంటున్నట్టుగా తెలిసింది. దీంతో సంక్రాంతికి విడుదలయ్యే సినిమాల విషయంలో కాస్త క్లారిటీ వచ్చింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం అనంతరం దిల్ రాజు, దామోదర ప్రసాద్, ప్రసన్నకుమార్ లు మాట్లాడుతూ సంక్రాంతికి రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన నిర్మాతలతో మీటింగ్ పెట్టామని, 2023 సంక్రాంతికి మూడు సినిమాలకే ఇబ్బంది అయిందని, ఇప్పుడు 5 సినిమాలు పోటీలో ఉండడంతో నిర్మాతలందరం చర్చించి ఓ నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

ఒక సినిమా వెనక్కి తగ్గితే ఏదో జరిగినట్టు కాదని అన్నారు. 15 రోజుల క్రితం నిర్మాతలతో మీటింగ్ పెట్టి గ్రౌండ్ రియాలిటీ చెప్పామని, ఈ రోజు మరోసారి రిలీజ్ విషయంలో ఉన్న ఇబ్బందులను తొలగించుకునేందుకు తెలంగాణ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులందరు కలిసి చర్చించామని ఈగల్ సినిమాను పోస్ట్ పోన్ చేసేందుకు హీరో రవితేజ నిర్మాతలు ఒప్పుకున్నారన్నారు. రవితేజ సపోర్ట్ ను చూసి అభిమానులు గర్వపడాలని అన్నారు. రవితేజ, ఈగల్ సినిమా నిర్మాత పీపుల్స్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఫిబ్రవరి 9న ఈగల్ సినిమా విడుదల ఉంటుందని స్పష్టం చేశారు. ఇక ఇప్పుడు సంక్రాంతికి 'హనుమాన్', గుంటూరు కారం', 'సైంధవ్', 'నా సామి రంగ' నాలుగు సినిమాలు మాత్రమే బరిలో ఉండనున్నాయి.



# లమరో వివాదంలో గుంటూరు కారం

**యద్దనపూడి కీర్తికిరీటాలకు కాపీ అంటూ ప్రచారం**

దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్ లో వస్తున్న సినిమా 'గుంటూరు కారం' వివాదంలో పడింది. నిన్న ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకొని యూ/ఏ సర్టిఫికెట్ కూడా తెచ్చుకుంది. అయితే ఆ తరువాత బయటకి కథ లీక్ అయినట్టుగా కనపడుతోంది. అందుకే ఈ సినిమా యద్దనపూడి సులోచనారాణి నవల 'కీర్తి కిరీటాలు' ఆధారంగా నిర్మించిందని ఒక వార్త వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ సినిమా ఆ నవల ఆధారంగా తీసింది అయితే, మరి త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆ నవలా రచయిత అయిన యద్దనపూడికి క్రెడిట్ ఇస్తారా అని కూడా వార్త నడుస్తోంది. ఎందుకో ఈ 'గుంటూరు కారం' మొదటినుండీ వివాదాల్లోనే వుంది. సినిమా అనుకున్న విధంగా మొదలవకపోవటం, మధ్యలో షూటింగ్ డిలే అవటం, ఆ తరువాత పాటల వివాదం, ఇప్పుడు మళ్ళీ 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీశారన్న ఈ వివాదం. ఇంతకు ముందు త్రివిక్రమ్ శ్రీనివాస్ 'అ.. ఆ... ' అన్న సినిమా కూడా తీశారు. అందులో నితిన్, సమంత జంటగా నటించారు. ఆ సినిమా కూడా యద్దనపూడి సులోచనారాణి నవల 'మీనా' ఆధారంగా తీసిన సినిమా. అదే నవలని కొన్ని దశాబ్దాల కిందట విజయనిర్మల దర్శకత్వంలో, కృష్ణ, విజయనిర్మల జంటగా 'మీనా' పేరుతో సినిమాగా కూడా వచ్చింది. అయితే త్రివిక్రమ్ 'అ.. ఆ... ' సినిమాగా అదే నవలని తీసినప్పుడు యద్దనపూడికి క్రెడిట్ ఇవ్వలేదు. అందరూ విమర్శించాక విడుదలైన కొన్ని రోజుల తరువాత ఆమె పేరు పెట్టి ఆమెకి క్రెడిట్ ఇచ్చారు. మరి ఇప్పుడు 'గుంటూరు కారం' నిజంగానే యద్దనపూడి 'కీర్తి కిరీటాలు' నవల ఆధారంగా తీసిన సినిమా అయితే ఆమెకి క్రెడిట్ ఇస్తారా? ఆ నవల, 'గుంటూరు కారం' కథ ఒకటేనా కాదా అన్నది సినిమా విడుదలైన తరువాత కానీ తెలియదు. కానీ ఒక్కటి మాత్రం ఇక్కడ చెప్పుకోవాలి. త్రివిక్రమ్ నిజంగానే 'కీర్తి కిరీటాలు' నవల 'గుంటూరు కారం' సినిమాగా మలిస్తే మాత్రం, మహేష్ బాబుకి పెద్ద విజయం వచ్చినట్టే. ఎందుకంటే ఆ నవల చాలా బాగుంటుంది, అవార్డు కూడా వచ్చింది ఆ నవలకి, అందులో తల్లి సెంటిమెంట్ తో పాటు చాలా భావోద్వేగాలు ఉంటాయి.


# లలవ్,మౌళిగా వస్తున్న నవదీప్




టాలెంటెడ్ యాక్టర్ నవదీప్ కొంత విరామం తర్వాత 'లవ్, మౌళి' గా సరికొత్తగా ప్రేక్షకులను పలకరించ బోతున్నారు. విభిన్నమైన, వైవిధ్యమైన ఈ చిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన నవదీప్ లుక్‌తో పాటు 'ద యాంథమ్ ఆఫ్ లవ్ మౌళి' సాంగ్ మంచి స్పందనను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేశాయి. తాజాగా ఈ చిత్ర ఆడియో జూక్ బాక్స్‌ని మాస్ మహారాజా రవితేజ ట్విట్టర్ ద్వారా విడుదల చేసి చిత్రయూనిట్‌కు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఓ ఈవెంట్‌లో ఈ చిత్ర పాటలను వినూత్నంగా విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను ఎవరైతే పాడారో.. వారితోనే ఆ పాటను ఈ ఈవెంట్‌లో పాడించి.. అదే పాటను వారిచేతే విడుదల చేయించారు. అనంతరం పాటలన్నీ కలిపి ఉన్న జూక్‌బాక్స్‌ని స్టార్ హీరో రవితేజ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. రవితేజ నటించిన 'ఈగల్' చిత్రంలో నవదీప్ ఓ కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. 'ఈగల్' ట్రైలర్ చూస్తుంటే.. నవదీప్ పాత్రకు ఈ చిత్రంలో చాలా ప్రాముఖ్యత ఉందనేది అర్థమవుతోంది. 'లవ్ ,మౌళి' సినిమాలోని పాటలను ఇలా వినూత్నంగా విడుదల చేయడం.. అలాగే మాస్ రాజా రవితేజ జూక్ బాక్స్ విడుదల చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని హీరో నవదీప్ అన్నారు. సరికొత్త చిత్రంతో రాబోతున్నానని నవదీప్ తెలిపారు. ఇంకా ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులు ఈ పాటల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ అధికారిగా గోపీచంద్..

## 'భీమా' మూవీ టీజర్ రిలీజ్




గోపీచంద్ హీరోగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం భీమా. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ రిలీజైంది. "రాక్షసుల్ని వేటాడే బ్రహ్మరాక్షసుడు వచ్చాడ్రా" అంటూ వినిపించే డైలాగ్ హీరో గోపీచంద్ ఎంట్రీని పవర్ ఫుల్ గా మార్చేసింది. గోపీచంద్ ఇందులో అక్రమార్కుల భరతం పట్టే పోలీస్ అధికారిగా కనిపించనున్నారు.

కాగా, ఈ చిత్రంలో ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ, నాజర్, నరేశ్, పూర్ణ, వెన్నెల కిశోర్, రఘుబాబు తదితరులు నటించారు. పక్కా యాక్షన్ జానర్ లో తెరకెక్కుతున్న చిత్రానికి కన్నడ మ్యూజిక్ డైరక్టర్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 16న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. %ుుుు